క్లుప్తంగా

నేడు, రేపు కబడ్డీ పోటీలు

ఎచ్చెర్ల: మండలంలోని ధర్మవరం గ్రామంలో స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా ఈ నెల 11, 12వ తేదీల్లో మండల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించనున్నారు. ఈ మేరకు ధర్మవరం కబడ్డీ నిర్వాహణ కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ఫోన్ 95150 63079, 63016 89130 నెంబర్లను సంప్రదించాలన్నారు.

అన్నపూర్ణ సేవకు రూ.10 వేల వితరణ


విరాళం అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రిమ్స్‌లో రోగుల సహాయకుల కోసం నిర్వహిస్తున్న అన్నపూర్ణ నిత్య అన్నదాన పథకానికి పమిడి బసవ జ్ఞాపకార్థం వారి కుమారుడు ప్రసాదరావు రూ. పది వేలు విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తాన్ని అన్నపూర్ణ పథకం కార్యదర్శి కిల్లాన ఫాల్గుణరావుకు మంగళవారం అందజేశారు. దాత ప్రసాదరావును రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు, పథకం అధ్యక్షుడు గంగుల రమణబాబు అభినందించారు.

సంతకాల సేకరణ

జి.సిగడాం: విజయవాడలో ఈ నెల 19న భారత్ రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ సందర్భంగా బుధవారం ప్రజలతో సంతకాల సేకరణ చేపట్టారు. మండలంలో అన్ని గ్రామ సచివాలయాల్లో సంతకాలు సేకరించారు. వాండ్రంగిలో జిల్లా దళిత ఐక్య వేదిక అధ్యక్షుడు, సర్పంచ్ సాకేటి నాగరాజు సమక్షంలో సంతకాలు సేకరించారు.

ఇబ్రహింబాద్‌లో..

ఎచ్చెర్ల క్యాంపస్: ఇబ్రహింబాద్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సామజాక న్యాయ మహా శిల్పం కార్యక్రమంలో భాగంగా బుధవారం సంతకాలు స్వీకరించారు. అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. పీఏసీఎస్ అధ్యక్షులు సనపల నారాయణరావు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

దుప్పట్లు వితరణ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని ఫుట్‌పాత్‌లపై ఉంటున్న నిరుపేదలైన అనాథలకు శిష్ట కరణం సంఘం సభ్యులు అండగా నిలిచారు. మంగళవారం రాత్రి వారికి కొత్త దుప్పట్లు అందచేశారు. ఆంధ్రప్రదేశ్ శిష్ట కరణ సంఘం అధ్యక్షుడు పోలిమహంతి ఉమా మహేశ్వరరావు, ఆలిండియా శిష్టకరణ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ, సీనియర్ ఫిజియోథెరపిస్టు డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

బొంతలకోడూరులో పశువైద్య శిబిరం

ఎచ్చెర్ల క్యాంపస్: బొంతలకోడూరులో బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. రిలయన్స్ ఫౌండేషన్, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వెటర్నరీ అసిస్టెంట్ సాయిప్రసాద్ వైద్య సేవలు అందించారు. సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు శిబిరం ప్రారంభించారు. పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. 120 పశువులకు గాలి కుంటువ్యాధి వ్యాక్సిన్లు వేశారు. రిలయన్స్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహా లింగార్చన


లింగార్చన నిర్వహిస్తున్న అర్చకులు

అరసవల్లి: ప్రత్యక్ష దైవం అరసవల్లి సూర్యనారాయణ స్వామి సన్నిధిలో మాసశివరాత్రి మహా పర్వ శివ పంచాయతన సహిత మహా లింగార్చన బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో అర్చకులు ఇప్పిలి సాందీప్ శర్మ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. ఈవో వి.హరిసూర్యప్రకాష్, సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు, వేదపండితులు పాల్గొన్నారు.

12న ఆశీళ్ల వసూళ్లకు బహిరంగ వేలం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నగరపాలక సంస్థ పరిధిలో మార్కెట్ అండ్ రోడ్ మార్జిన్లలో వ్యాపారాలు చేసేవారి నుంచి 2024–25 ఆర్థిక సంవత్సరానికి ఆశీలు వసూళ్లకు ఈ నెల 12వ తేదీన నగరపాలక సంస్థ కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో బహిరంగ వేలం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని కమిషనర్ చల్ల ఓబులేసు బుధవారం ఓ ప్రకటలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సాల్వెన్సీగా రూ. పది లక్షలు, ధరావత్తుగా రూ. 3 లక్షలు చెల్లించాల్సి ఉందన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయం పని వేళల్లో సంప్రదించాలన్నారు.

ఆట అదుర్స్..

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 'ఆడుదాం–ఆంధ్రా' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా సచివాలయ స్థాయిలో పోటీలను దిగ్విజయంగా పూర్తి చేసింది. ఇక్కడ ప్రతిభ చూపించిన వారితో మండలస్థాయి పోటీలను బుధవారం నుంచి ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై పోటీలను ఉత్సాహభరిత వాతావరణంలో ఆరంభించి ఆటగాళ్లను ఉత్సాహ పరిచారు. పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.


జి.సిగడాం: సంతవురిటిలో వాలీబాల్ పోటీను ప్రారంభం చేస్తున్న ఎమ్మెల్యే కిరణ్ కుమార్


గార: కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు


గార: కె.మత్స్యలేశంలో క్రికెట్ ఆడి పోటీలను ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు


రణస్థలం: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో క్రికెట్ పోటీలను వీక్షిస్తున్న జేసీ ఎం.నవీన్


ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ మొదలవలస చిరంజీవి


ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో మండల స్థాయిలో ఖోఖో అడుతున్న ముద్దాడ, కుప్పిలి జట్లు

బాలలను పనిలో పెడితే కఠిన చర్యలు


అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఎచ్చెర్ల క్యాంపస్: పాఠశాలల్లో ఉండాల్సిన పిల్లలను పనుల్లో పెట్టుకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసి నాయుడు అన్నారు. చిలకపాలెంలో బుధవారం నిర్వహించిన రెస్క్యూ అండ్ రీహేబిలిటేషన్ ఆఫ్ చైల్డ్ లేబర్ ర్యాలీ, పర్యవేక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విద్యా హక్కు చట్టం మేరకు పిల్లలు పాఠశాలల్లోనే ఉండాలన్నారు. జిల్లా బాలల రక్షణ అధికారి కె.వి.రమణ, మానవ అక్రమ రవాణా యూనిట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటరావు, అసిస్టెంట్ లేబర్ అధికారులు కొండలరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి..

వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషిచేస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. ఎచ్చెర్ల స్కిల్ కాలేజీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు వినియోగదారుల హక్కుల చట్టాలపై అవగాహన కల్పించారు. టీటీడీసీ ఇన్‌చార్జ్ వరహానర్సింహులు, శిక్షకులు సింహాద్రి నాయుడు, నాగమణి, ప్రభావతి పాల్గొన్నారు.

నైతిక విద్యతోనే ఆదర్శ సమాజం


వివేకానందుని చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: తరగతి గతిలో నైతిక విలువలతో కూడిన విద్యను బోధించడం ద్వారా ఆదర్శవంతమైన సమాజం సాధ్యమని జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఉపనిషన్మందిరంలో శ్రీశారదా రామకృష్ణ సేవా సమితి సారథ్యంలో నిర్వహిస్తున్న జాతీయ యువజనోత్సవాల ఐదవ రోజు బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు విధిగా వివేకానందుని సాహిత్యాన్ని చదవాలని సూచించారు. ముందుగా వివేకానందుని చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పుష్పాంజలి ఘటించారు. మందిరం సమన్వయకర్త నిష్టల నర్సింహమూర్తి, ఉపాధ్యక్షులు పతంజలి శాస్త్రి, సమితి ప్రతినిధులు డి.ఈశ్వరరావు, ఎ.విశ్వేశ్వరరావు, ఉత్సవ కన్వీనర్ మందపల్లి రామకృష్ణారావు, బి.సత్యన్నారాయణ, యువి రవమణ, కనుగుల సత్యం, వై.వి.రమణారావు ఉన్నారు.

మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలి

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ


మాట్లాడుతున్న రామకృష్ణ

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. మున్సిపల్ కార్మికుల ఎనిమిదో రోజు సమ్మెలో భాగంగా శ్రీకాకుళం కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న శిబిరాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులు సమాజంలో భాగమేనన్నారు. వారి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు ఎం.రాఘవ, కె.వేణుగోపాల్, ఎన్.పార్థసారథి, కె.తిరుమల, ఎ.అసిరినాయుడు, ఆర్.సోగ్గాడు, గురుమూర్తి, సీతమ్మ, మంగమ్మ, ఇందు, లక్ష్మి పాల్గొన్నారు.

సందేశాత్మక రచనలు చేయాలి


అప్పలనాయుడును సత్కరిస్తున్న జేసీ నవీన్

శ్రీకాకుళం కల్చరల్: రచయితలు సందేశాత్మక రచనలు చేయడం వలన సమాజానికి ఉపయోగకరంగా ఉంటుందని జాయింట్ కలెక్టర్ నవీన్ అన్నారు. స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో సంక్రాంతి జనకవనాలు పేరిట కవి సమ్మేళన బుధవారం జరిగింది. 30 మందికి పైగా కవులు కవితలను వినిపించారు. అనంతరం వైఎస్సార్ జీవన సాఫల్య పురస్కార గ్రహీత, నవలా రచయిత అట్టాడ అప్పలనాయుడును జేసీ నవీన్ చేతుల మీదుగా సత్కరించారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందచేశారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమారరాజు, గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం ప్రతినిధి వి.జి.కె.మూర్తి, కంచరాన భుజంగరావు, చింతాడ రామారావు ఉన్నారు.

విజయగణపతికి దీపారాధన

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో ఉన్న విజయగణపతి దేవాలయంలో స్వామికి అష్టోత్తర శత దీపారాధనలు బుధవారం జరిగాయి. ఆలయ అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో భక్తులు అధికమంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరం

శ్రీకాకుళం కల్చరల్: అరసవల్లి ఆదిత్య కన్‌స్ట్రక్షన్ అండ్ కన్సల్టెన్సీ అనుబంధ సంస్థ ఆదిత్య ఆర్చరీ అకాడమీ విద్యార్థులు ముందస్తు సంక్రాంతి వేడుకలను బుధవారం జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏఎస్పీ పి.విఠలేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడి నడవడికను అలవరుచుకోవాలన్నారు. డాక్టర్ ముద్దాడ చిన్నబాబు, అకాడమి డైరెక్టర్ చెటికం రాజ్‌కుమార్, జి.వెంకటేశ్వరరావు, ఎ.శివాజీ, పి.గోవిందరావు, కృష్ణప్రసాద్, ఓ శ్రీనివాసరావు, తిరుపతిరావు, సీహెచ్.చంద్రమౌళి పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ


పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: లావేరు మండలం మురపాక గ్రామంలో బుధవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మురపాక సచివాలయం కన్వీనర్ బాలి శ్రీనివాసనాయుడు, లక్ష్మణరావు, తేనెల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

31 మద్యం సీసాలు స్వాధీనం


ఎచ్చెర్ల క్యాంపస్: కుప్పిలికి చెందిన నిమ్మ రమణ, వంగపల్లి రమణ ఇళ్ల వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 31 మద్యం సీసాలను పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరినీ అరెస్టు చేశారు.

రేషన్ సరుకుల పంపిణీ పరిశీలన


రేషన్ సరుకుల పంపిణీని పరిశీలిస్తున్న జేసీ నవీన్

రణస్థలం: జే.ఆర్.పురం పంచాయతీలోని దన్నానపేట కాలనీలో ఇంటింటికీ అందజేస్తున్న రేషన్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ తనిఖీ చేశారు. తూకంతోపాటు బియ్యం నాణ్యతను పరిశీలించారు. కందిపప్పు అందరికీ అందజేస్తున్నారా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా నిర్దేశిత వీధిలోని గ్రామ వలంటీర్లు జీయో ట్యాగింగ్ చేసి సరుకులు ఇవ్వాలన్నారు. డీఎస్ఓ డి.వెంకటరమణ, తహసీల్దార్ సనపల కిరణ్ కుమార్, డీటీ హేమసుందర్, యూడీ ఆర్ఐలు రమాబాయి, వి.వెంకటేష్ పాల్గొన్నారు.

జాతీయ ఫుట్‌బాల్ పోటీలకు ఇద్దరు ఎంపిక


క్రీడాకారులతో డీఈవో, పీడీలు

శ్రీకాకుళం న్యూకాలనీ: జాతీయ స్కూల్‌గేమ్స్ అండర్–14 ఫుట్‌బాల్ పోటీలకు జిల్లా నుంచి శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌కు చెందిన జె.దిలీప్, టీపీఎం మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌కు చెందిన టి.దుర్గాప్రసాద్ ఎంపికయ్యారు. పోటీలు ఈనెల 15 నుంచి 18వ తేదీ వరకు రాంచీలో జరగనున్నాయి. క్రీడాకారులను డీఈవో కె.వెంకటేశ్వరరావు బుధవారం అభినందించారు.

శివాలయంలో మాస శివరాత్రి పూజలు



శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పలు శివాలాయల్లో మాస శివరాత్రిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు, అలంకరణలు బుధవారం చేశారు. గుడివీధి ఉమారుద్ర కోటేశ్వరస్వామి దేవాలయంలో స్వామికి నక్షత్ర హారతులు, అలంకరణ చేశారు. నక్కవీధిలోది ఉమాజఠలేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి నారికేళజలం జలంతో అభిషేకాలు జరిగాయి. భక్తులకు అన్నదానం చేశారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు

● ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్


రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: ప్రజల ఇంటి ముంగిటకే ప్రభుత్వం సేవలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. పాలఖండ్యాంలో హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన చేస్తున్నారని, వీటికి నిదర్శణమే గ్రామ సచివాలయాలు, ఆరోగ్య కేంద్రాలన్నారు. ఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, ఎంవీఎస్ చైర్మన్ మక్క వెంకటిసాయి, జిల్లా నాయకులు పిల్లల శివకుమార్, రాయపురెడ్డి సూర్యనారాయణ, ఇజ్జి గోవిందరావు, గర్లంకి శ్రీనివాసరావు, డకర సన్యాసిరావు, డకర కృష్ణ, పీఏసీఎస్ చైర్మన్లు ఎర్నేన ప్రకాశరావు, పల్లేటి సన్యాసిరావు, పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ


ప్రేమసాయి వృద్ధాశ్రమంలో దుస్తులు, దుప్పట్లు అందజేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు

హిరమండలం: పెద్దకోరాడలోని ప్రేమసాయి వృద్ధాశ్రమంలో వృద్ధులకు, కొత్తూరు మండలం ఇరపాడులోని అనురాగ నిలయలంలోని వాసులకు శ్రీకాకుళం పట్టణానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు వస్త్రాలు, దుప్పట్లు బుధవారం పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధి వై.వి.రమణ మాట్లాడుతూ గత మూడేళ్లుగా సంక్రాంతిని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. బొత్స అప్పలస్వామి మాస్టార్ జ్ఞాపకార్థం దాడిశెట్టి హేమలత రూ.20 వేలు విలువ చేసే కిరాణా, కాస్మోటిక్స్ వస్తువులు అందించారు. సంస్థ సభ్యులు పాలకొండ రమణ, కవిటి విజయలక్ష్మి, కోరాడ సోమేశ్వరరావు, అమ్మాజీ, బసవ కృష్ణ, అమృత, ఆశ్రమ కోఆర్డినేటర్ సాయిబాబా, సభ్యులు గోవిందశర్మ, చంటిమాస్టర్, మేనేజర్ జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

వర్గరహిత సమాజం లక్ష్యంగా ఉద్యమం

● ప్రొఫెసర్ కె.ఎస్.చలం


ఐక్యత చాటుకుతున్న ప్రతినిధులు

గార: సమాజంలో వర్గదోపిడీ, అసమానతలు లేని సమాజం కోసం విద్యారంగం దోహదపడాలని, విద్యకోసం సాగే ఉద్యమాలను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు నడుం కట్టాలని ప్రముఖ విద్యావేత, ప్రొఫెసర్ కె.ఎస్.చలం అన్నారు. శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్సు వెనుక శాంతినగర్ కాలనీ కళింగభవన్లో ఏపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ బుధవారం నిర్వహించిన మార్పు బాలకృష్ణమ్మ 11వ స్మారక సభలో ఆయన మాట్లాడారు. 77 ఏళ్ల ఏపీటీఎఫ్ ఉద్యమ చరిత్రలో 55 ఏళ్ల కాలం ఏపీ టీచర్స్ ఫెడరేషన్లో తనకు వీడని అనుబంధం ఉందన్నారు. అమరజీవి మార్పు బాలకృష్ణమ్మ సహచరునిగా విద్యారంగంలో సదీర్ఘమైన ప్రయాణం సాగించిన అనుభవంతో మాట్లాడుతున్నామన్నారు. కార్పొరేట్ శక్తులకు విద్య ఖరీదైన సరుకుగా మారిందని, విద్యావంతులుగా ఉన్న ఉపాధ్యాయులు సైతం ఈ వలలో చిక్కి సామాజిక ఉద్యమాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణమ్మ ఘనంగా నివాళులర్పించారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు జి. హృదయరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.చిరంజీవి, ఐఫియా జాతీయ కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, జి.సత్యన్నారాయణ, కె.సుబ్బారెడ్డి, ఎ.సదాశివరావు తదితరులున్నారు.

యోగాసన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో పీడీ మూర్తికి చోటు


సర్టిఫికెట్‌ను ప్రిన్సిపాల్‌కు చూపిస్తున్న పీడీ కె.వి.ఎస్ మూర్తి

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కె.వి.ఎస్ మూర్తి అరుదైన రికార్డును నమోదు చేశారు. విశాఖ బీచ్‌రోడ్‌లో ఉన్న గాదిరాజు ప్యాలెస్‌లో ఈనెల 9వ తేదీన నిర్వహించిన యోగాసన కార్యక్రమంలో 88 నిమిషాల్లో 2592 ఆసనాలు వేయడం ద్వారా యోగాసన బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం లభించినట్లు ఓం ఫ్రీ యోగా సంస్థ ప్రకటించింది. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ సంతోషం వ్యక్తం చేశారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రోణంకి హరిత, ఎం.ప్రదీప్ ఉన్నారు.

25 మంది రక్తదానం


రక్తదానం చేస్తున్న మత్యకారులు

శ్రీకాకుళం కల్చరల్: కొమర శంకరనారాయణ జయంతిని పురస్కరించుకొని సీఫోర్స్ ట్రస్టు పోర్టు కళింగ పట్టణం వారి ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం బుధవారం జరిగింది. 25 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వి.కొరలయ్య, ఎం.వైకుంఠరావు మాట్లాడుతూ... శంకర్‌నారాయణ సీమాన్స్‌కి ఆద్యులన్నారు. ఎంతో మంది యువతకి ఉద్యోగం కల్పించడంలో దోహదపడ్డారని గుర్తు చేశారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు కె.సత్యన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి లక్ష్మి పోటీలు


పోటీల్లో పాల్గొన్న మహిళలు

శ్రీకాకుళం కల్చరల్: క్వీన్ ఈవెంట్స్ ఆర్గనైజర్లు ఎం.ఉషారాణి, టి.ఉషారాణిల ఆధ్వర్యంలో అరసవల్లిలోని ఎల్ఎస్ గ్రీన్ ఫంక్షన్ హాల్‌లో సంక్రాంతి లక్ష్మి–2024 పోటీలు బుధవారం జరిగాయి. మహిళలు, బాలికలు, వివిధ శాస్త్రీయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. 50 మంది పోటీల్లో పాల్గొనగా 20 మందిని ఎంపికచేసి బహుమతి ప్రదానం చేశారు. మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, సింధూర ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ సింధూర, జీఎస్వీ మేనేజింగ్ పార్టనర్లు సుజాతం నిర్మలాకుమారి తదితరులు పాల్గొన్నారు.